Wrote in easy Telugu, many works on music charming that ocean - A Violinist of repute - The soul Telugu artiste with free citizenship with the President's award.

షేక్ చిన మౌలానా

ప్రముఖ నాదస్వర విద్వాంసుడు.

Shaik China Moulana

A great Nada-Swara- Vidwan.

ఈమని శంకరశాస్త్రి

సంగీతానికి మూలమైన వేదపన్నాలను వీణపై పలికించిన వీణాతత్వవేత్త-వీణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తెనుగువాడు.

Emani Sankara Sastry

A player of Veena who produced the source of music-The Vedic Hymns, on the Veena and resurrected the stature of music - A Telugu son who established the great men of Veena in the world.

మంగళంపల్లి బాలమురళీకృష్ణ

పదేళ్ల పిన్నవయస్సులో త్యాగరాజ సమాధివద్ద తలలుపండిన పండితులను పరవశింపచేసిన గాన కళాకోవిదుడు. వాగ్గేయకారుడు, కళాప్రపూర్ణ బిరుదాంకితుడు.

M. Balamurali Krishna

A musical prodigy that sang over the heads of reputed musicians at the tender age of ten at Tiruvayur. Composer - musician. Conferred an honorary Doctorate in letters.

ధర్మాల రామమూర్తి

మృదంగ తత్వంపైన సమగ్రమైన పరిశోధనా గ్రంథాన్ని రచించారు. మృదంగ విద్వాంసుడు.

Dharmala Rama Murthy

A scholar on playing the one piece Indian drum "Mrudangam". The author of a comprehensive work on the significance and philosophy of the divine instrument "Mrudangam".

సమ్మెట అంబాప్రసాద్

పాశ్చాత్య వాద్యవిశేషం-హార్మోనియాన్ని భారతీయ సంగీతానికి అతిసున్నితంగా మలచిన నిపుణుడు-ఆకాశవాణి నిషేధించిన ఈ వాద్యాన్ని తిరిగి ప్రతిష్ఠించిన కీర్తి ఈయనదే.

S. Amba Prasad

He moulded the western instrument Harmonium into playing Indian Music with a delicacy, that is his success. His efforts in re-introducing the harmonium into Akasavani are beyond praise.

ఘంటసాల వెంకటేశ్వరరావు

తన కంఠశాల లోగిళ్ళలోంచి అపూర్వ, అపవర్గ ద్వారాలను తెరచిన అమరగాయకుడు-చివరి ఊపిరినిగూడ చిరుపాటగాచేసి గుండె ఖాళీచేసి, వెళ్ళిపోతూ, పాటలోని మధురిమని, మధురిమలోని దివ్యత్వాన్ని, మనకు మిగిల్చిన అమరగాయకుడు.

Ghantasala Venkateswara Rao

Through the threshold of his voice opened a new Vistas of heavenly splendour. He created the swan song out of his last breath. The memory and experience of his nectar like music still flows through the fringes of eternity.

శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు

అజ్జాడ స్వగ్రామం - ఆదిభట్ల ఇంటిపేరు - సంగీత సాహిత్యాలలో నిధి-హరికథా పితామహుడు-షేక్స్పియర్ మహాకవి రచించిన 32 నాటకాలను అచ్చతెనుగులో కనువ

Adibhatla Narayanadasu

Ajjada is his place of birth. Surname is Adibhatla. Expert in music and literature. Doyen of Harikatha (Divine story telling) translated all the 32 works of Shakes-

దించిన మహాకవి. 'ఉమర్ ఖయాం', 'రుబైయా' లను పార్శీకభాష నుంచి అచ్చ తెనుగులోనికి అనువదించారు. హరికథయే నారాయణదాసు-నారాయణదాసే హరికథ.

peare into Telugu-Translated into pure Telugu 'Omar Khayam' from Persian original-Harikatha is Narayandas and Narayandas is Harikatha.

కోడమగుల్ల జగన్నాథాచార్యులు

నిజాం రాష్ట్రపు నారాయణదాసు. చతుర్భాషా కోవిదులు - కథాగానంతో కైవల్యాన్ని చేరిన యోగి—

Kodamagulla Jagannadhacharyulu

Narayanadas of Nizam's Dominions-learned in four languages-A modern saint who attained salvation with devotional singing.

పాతూరి మధుసూధనరావు

హరికథా గానంలో సిద్ధహస్తుడు.

Paturi Madhusudhana Rao

A great expert in Harikatha.

చింతా వెంకట్రామయ్య

కూచిపూడి నృత్య నాటకాలను వినాయకచవితి పందిళ్ళలో వేయిస్తూ కూచిపూడి నృత్య ప్రత్యేకతను నిలబెట్టి, నృత్యనాటకాలను ప్రదర్శింపచేసిన ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు.

Chinta Venkata Ramayya

A distinguished Kuchipudi dance master who retained the purity of Kuchipudi dance-Even though the dance dramas were presented in the market place pandals of 'Vinayaka Chaviti'.

వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి

కూచిపూడి నృత్య సాంప్రదాయంలో పండితులు, ప్రామాణికులు, భామాకలాపంలోను, ఇతర శాస్త్రీయ నృత్యాలలోను సాటిలేని మేటి. నేటి నర్తకులు వారిని తమ గురువుగా చెప్పుకొని గర్విస్తారు.

Vedantam Lakshminarayana Sastri

A famous scholar an authority and expert of kuchipudi dance. Expert in Bhamakalapam and other classical items claimed as the Guru by many a classical dancer of kuchipudi style.

నటరాజ శ్రీ రామకృష్ణ

విస్మృతమైన నాట్య రీతులను పునరుద్ధరించి నాట్యానికి భాష్య వ్యాఖ్యానం చేసినవాడు.

Nataraja Sri Ramakrishna

Revived many a forgotten style of dance-An able commentator and demonstrator and teacher of dance.

గాడిచర్ల హరిసర్వోత్తమరావు

పత్రికా రచయిత-గ్రంథాలయోద్యమ నిర్మాతలలో ఒకరు.

అయ్యంకి వెంకటరమణయ్య

భారతదేశంలో, గ్రంథాలయోద్యమానికి పితామహులు—పంజాబులో మొట్టమొదటి గ్రంథాలయోద్యమం సభను నిర్వహించారు.

కోదాటి నారాయణరావు

గ్రంథాలయోద్యమ నిర్మాత, గాంధీ మార్గగామి. న్యాయవాది. వక్త. నిరాడంబరుడు.

వట్టికోట ఆళ్వార్‌స్వామి

దేశోద్ధారక గ్రంథమాల స్థాపకుడు. విప్లవాన్ని విశ్వసించిన జాతీయవాది. నిజాం రాష్ట్రంలో అనేక గ్రామాలలో గ్రంథాలయాలు నెలకొల్పిన దేశాభిమాని - వెట్టిచాకిరీ యితివృత్తంపై నవలలు వ్రాసిన వారిలో ప్రథముడు.

వేమవరపు రామదాసు పంతులు

వృత్తిచేత ప్లీడరు. సహకారోద్యమ వ్యాప్తికై చాల శ్రమపడ్డారు. సహకార విషయాలలో ప్రామాణికుడు. లండనులో జరిగిన అంతర్జాతీయ సహకార సమ్మేళనానికి భారత ప్రతినిధి.

నరసింహ దేవర సత్యనారాయణ

సహకారోద్యమ సారథి—జాతీయవాది.

Gadicherla Hari Sarvottama Rao

A great journalist- Builder of library movement.

Ayyanki Venkata Ramanaiah

A pioneer of the library movement in India-Conducted the first all India library movement in Punjab.

Kodati Narayana Rao

A builder of Library movement. Follower of Gandhi. An orator, lawyer and a model of simplicity.

Vattikota Alwarswamy

Founder of Desoddharaka grandhamala, a nationalist who believed in revolution, a Patriot who established Libraries in many villages in Nizam's state, a first novelist who wrote on feudal background.

Vemavarapu Ramadasu Pantulu

An eminent lawyer by profession. Worked incessantly for the expansion of co-operative movement. Regarded as an authority on Co-operative movement. Represented India in the International Co-operative Congress at London.

Narasimha Devara Satyanarayana

Pioneer of Co-operative movement, staunch Nationalist.

ధర్మవరం రామకృష్ణమాచార్యులు

ఈయన గొప్ప నటుడు, నాటక రచయిత. ఆంధ్ర నాటక పితామహుడు. 28 నాటకాలు వ్రాశారు. వీటిలో 2 కన్నడంలోనూ 1 ఇంగ్లీషులోనూ వ్రాసారు. 'చిత్ర నళీయం', 'సారంగధర' నాటకాలు ప్రసిద్ధాలు. తెలుగు నాటకరంగంలో మొదటి విషాదాంతం గల నాటకం సారంగధర. తెలుగు నాటకాలలో పాటలను మొట్టమొదట ప్రవేశపెట్టారు.

Dharmavaram Ramakrishnamacharyulu

A great dramatist and actor. Regarded as the father of Telugu drama. He wrote 28 plays. Most of them in Telugu, 2 in Canarese and 1 in English. His plays 'Chitranaleeyam' and 'Sarangadhara' are famous. The latter is the first tragedy on Telugu stage. First to introduce songs in Telugu plays.

హరిప్రసాదరావు

వీరు ఆంధ్రపితామహులు. గుంటూరు ఫస్టు కంపెనీలో నాయక పాత్రలు ధరించేవారు. హరిశ్చంద్ర, సారంగధర, దుర్యోధన, నల, బాహుక ల పాత్రలకు ఈనాటికీ పేరిదే ఒరవడి.

Hari Prasada Rao

Regarded as the father of acting. Associated with the first Company of Guntur. His famous roles are Harischandra, Sarangadhara, Duryodhana, Nala and Bahuka.

తాడిపర్తి రాఘవాచార్యులు

బళ్ళారిలో న్యాయవాది. ప్రథమంగా అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన షేక్స్పియర్ నాటక, నటులలో నటుడు. నేత్రాన్ని కూడ నటవిద్యకు మూలధనంగా చేసిన మహా నటుడు - హిరణ్యకశ్యప - చాణక్య - పఠాన్ పాత్రపోషణకు తనకు తానేసాటి.

T. Raghavacharyulu

A Lawyer from Bellari, originally a Shakespearean actor who earned his reputation abroad and an eminent actor who knew the use of his asset the 'eye'. Reputed for his portrayal of Hiranyakasyapa, Chanakya, Ramadas and Pathan.

ఈమని లక్ష్మణస్వామి

హిందీ భాషా విశారదుడు – నాటక రచయిత - 1884 లో బందరులో "నేషనల్ థియేటరు" స్థాపించి హిందీ నాటకాలలో నటించి బిపిన్‌చంద్రపాల్ వంటి దేశ నాయకుల మెప్పుపొందిన తెలుగువారి మేటి హిందీనటుడు.

Emani Lakshmanaswamy

A scholar in Hindi and wrote plays in that language-started the "National Theatre" at Machilipatnam in 1884. An excellent actor-Hero of Hindi plays and won the admiration of the famous leader Bipinchandrapal.

యడవల్లి సూర్యనారాయణ

దుష్యంతుడికి బంగారు కిరీటం, సత్యవంతుడికి వెండి గొడ్డలిని ప్రజలనుండి బహూకృతి పొందిన మహానటుడు– సంస్కృత శ్లోకాలను తెలుగు పద్యాలను సుబోధకంగా పఠించిన నేర్పరి.

బలిజేపల్లి లక్ష్మీకాంతం

ప్రసిద్ధ నాటకకర్త, ప్రసిద్ధిచెందిన హరిశ్చంద్ర, బుద్ధిమతీ విలాసం, సాత్రాజీతీయం, వీరి నాటకాలు. నటులు. నాటకాలలోను, సినిమాలలోనూ పాత్రలు ధరించారు. సినీ రచయిత.

అద్దంకి శ్రీరామమూర్తి

పద్యానికో రాగాన్ని ఎన్నుకొని, పద్య, రాగ, భావాలను అనుసరించి నటించడంలో నేర్పరి-ఆయన ధర్మ రాజు, దశరథ పాత్రలు మరపురానివి. సినిమాలలోకూడ నటించాడు.

గోవిందరాజుల సుబ్బారావు

వృత్తిచేత వైద్యుడు, ప్రవృత్తిచేత మహానటుడు, ఈర్ష్యా, అసూయలకు అతీతుడు. అనేక ప్రముఖ నటులకు శిక్షణ నిచ్చిన మహామేధావి. ఇటు నాటక రంగంలోను, అటు సినిమారంగంలోను అసమాన నైపుణ్యాన్ని ప్రదర్శించిన సవ్యసాచి-మహామనీషి.

కపిలవాయి రామనాథశాస్త్రి

పద్యానికి ఒక ప్రత్యేక బాణిని సృష్టించి పద్య పఠనకు మార్గదర్శకుడైనాడు - గ్రామఫోను రికార్డులలో ఆయన పాడిన పాటలు ఈనాటికీ అజరామరాలు-నేటి గాయక, నటులకు మాతృకలు.

Yadavalli Suryanarayana

Honoured by the people with a gold crown for Dushyanta and a silver axe for Satyavan. An adept in rendering the Sanskrit slokas and Telugu verse with equal facility and knowledglbility to the unlearned-An unparalleled actor.

Balijepalli Lakshmikantam

Famous dramatist, who wrote the popular play 'Harischandra', 'Buddhimati Vilasam' and 'Satrajitiyam'. Actor. Played in his plays and in the films, wrote scripts and dialogues for them.

Addanki Srirama Murthy

An expert in selecting a melody for a verse and blending their souls into one, and acted his roles to perfection. Unforgettable in his roles of Dharma Raja and Dasaratha-Acted in films too with distinction.

Govindarajula Subba Rao

Professionally a great medical man by adoption a great actor who is beyond jealousy and prejudice-An intellectual who trained many a famous actor of his times. Equally proficient in acting on the stage and the screen. A great humane soul.

Kapilavayi Ramanatha Sastry

Evolved a special style for rendering words and is the ideal for succeeding generations-The verses and songs of his in gramophone records are even alive today. They are the models to the modern actors in musical plays.

జొన్నవిత్తుల శేషగిరిరావు

ఆంధ్ర గంధర్వ అన్నది బిరుదు. తన అమరగానంతో అనేక రంగస్థల పాత్రలను నిర్వహించి 'సక్కు-బాయి' లో పాండురంగడుగా అశేష కీర్తి ఆర్జించారు.

Jonnavittula Seshagiri Rao

His title was Andhra Gandharva. He has successfully played many roles on the stage, with his melodious music. Most famous as Panduranga in Sati Sakku Bai.

బెల్లంకొండ సుబ్బారావు

వృత్తిచేత వకీలు–అభినయ సంపత్తిచేత నటుడు–పాండవ నాటకాలలో కృష్ణ పాత్రకు ఎన్నదగిన వారిలో ముంజులూరి కృష్ణారావు తరువాతివాడు–పద్యాని కొక ప్రత్యేక బాణి–మీసాలతో కృష్ణపాత్ర ధరించి, కృష్ణునకు మీసాలు ఉన్నవా? లేవా? అనే సమస్యను సృష్టించాడు–గొప్పనటుడు.

Bellamkonda Subba Rao

Vakil by vocation-An artist by acting-He is only second to Munjuri Krishna Rao- possessed an individual style in rendering verse-He provided a bone of contention whether Krishna had moustache or not - by donning Krishna's role with his natural Moustache -whatever that be a great actor.

స్థానం నరసింహారావు

స్త్రీ పాత్రలను స్త్రీలకన్న మిన్నగా నటించగల మహానటుడు. శృంగార నాయిక పాత్రలలో గణనీయుడు- సరళవాగ్ధి- ఈయన సత్యభామ, చిత్రాంగి పాత్రలు తరువాతి వారికి ఒరవడులు- ఆయన మీరజాలగలడా- బాణి ఈనాటికీ అదే- నటకావతంసుడు- రంగస్థల నటులలో ఏకైక పద్మశ్రీ.

Stanam Narasimha Rao

A great actor who played women roles with a better accent than women - great in playing amorous heroines. A gifted speaker. His roles "Satya Bhama, Chitrangi" are ideals to the succeeding generations. His style of singing song "Meerajalagalada" is still followed - A topping stage actor and the first Padmasri among actors.

బండా కనకలింగేశ్వరరావు

ప్రముఖ రంగస్థల నటుడు- 'గుత్తివంకాయ కూర' పాటకు ప్రసిద్ధి- సినీ నటుడు- కూచిపూడి నృత్యానికి కొత్త రూపాన్ని పూర్వస్థాయిని చేకూర్చడంలో వీరు సల్పిన కృషి చిరస్మరణీయమైనది.

Banda Kanakalingeswara Rao

A famous artist - Reputed for his song 'Gutti Vankaya kura' - A film artiste also- His efforts in resurrecting Kuchipudi Dance giving it a new stance and establishing the former status to this dance-Have to be perpetually remembered by Kuchipudi dancers and lovers of art.

కళ్యాణం రఘురామయ్య

ఈలపాట రఘురామయ్యంచే తెలుస్తుంది– ఊపిరిని రాగంగా మలచిన సంగీత నటుడు– శరీరాన్ని 74 పళ్ళ వరకు అదుపులో పెట్టుకున్న, తల నెరవని, తల వండిన నటుడు... గానలోలుడు– వందకుపైగా సినిమాలలో నటించాడు– వలపు తేనియలూరిన వనజ వీపు– చెవులలో మారు మ్రోగుతూనే ఉంటుంది.

K. Raghuramaiah

A great exponent of finger flute with no parallel - An artist who has moulded stage music into divine inspiration and established that music itself is acting-A ripe youth of 74 in physique and voice-Actor with supernal voice and celestial melody - starred in over hundred films - His poem in "Gollabhama" continues to linger in our memory.

ప్రొ. వి. చంద్రశేఖరం

భగవంతుడు ప్రసాదించిన ఒక్కరూపాన్ని అనేక రూపాలతో అద్వైతం పొందిన అద్వితీయ రూపకల్పనా యోగి.

Prof. V. Chandrasekharam

With the aid of the God given figure, identified in portraying many a form, like an Actor-saint.

నేరెళ్ల వేణుమాధవ్

ధ్వన్యనుకరణ ప్రవీణుడు.

Nerella Venu Madhav

An expert in mimicry.

రఘుపతి వెంకయ్య

ఛాయాచిత్ర గ్రహణంలోనూ, చలనచిత్ర రంగంలోనూ తెలుగువారిలో ప్రథముడు– పాశ్చాత్యులను తలదన్నిన మేటి ఛాయాగ్రాహకుడు.

Raghupathi Venkayya

The first among Telugus in Photography and Cinematography - A photographer who excelled Westerners.

రఘుపతి ప్రకాశ్

చలనచిత్ర నిర్మాణంలో, ఇంగ్లండులోనూ, అమెరికాలోనూ శిక్షణపొంది తమ తండ్రిగారైన రఘుపతి వెంకయ్య గారితో కలసి 1920లో మొట్టమొదటి మూకీ చిత్రాలను నిర్మించారు— ప్రముఖ దర్శకులు, సి. పుల్లయ్య, వై. వి. రావుగారలు, వీరివద్ద శిక్షణ పొందారు.

Raghupathi Prakash

Was trained in England and USA in cinematography-produced first silent movies in 1920 along with his father R. Venkaiah—late C. Pullaiah and Y.V. Rao were trained by him.

బి. యన్. రెడ్డి

కళనూ, వాస్తవికతనూ, ఆదర్శాన్నీ మేళవించి సినిమాను కళగా కూర్చిదిద్దిన ఆదర్శ దర్శకుడు. సహృదయుడు- పద్మభూషణ బిరుదాంకితుడు.

B. N. Reddy

The general director who rendered Cinema art as a confluence of art, reality and idealism. Amiable by disposition conferred " Padma Bhushana".

ఘంటసాల బలరామయ్య

ప్రతిభా ఫిల్మ్స్‌తో ప్రతిభ నార్జించిన దర్శక నిర్మాత.

Ghantasala Balaramaiah

Producer - director - Earned reputation through Pratibha films.

వేదాంతం రాఘవయ్య

కూచిపూడి నాట్యకళలో నిష్ణాతుడై, సినీరంగంలో దిగ్దర్శకుడైన ప్రతిభాశాలి.

Vedantam Raghavaiah

Besides being a very great exponent of Kuchipudi style of Dance, he also carved for himself a great niche as an eminent director of films.

శ్రీమతి రామతిలకం

విశిష్టమైన గానపంపత్తిగల నటి. ఈమె సత్యభామ, యశోద పాత్రలు మరపురానివి.

Smt. Ramatilakam

An actress with a gifted voice-Her roles of Satyabhama, and Yasoda are still remembered-The verse "Kalayo Vaishnava Mayayo" reverberates in the ears of those who heard her.

వేమూరి గగ్గయ్య

పౌరాణిక దుష్టపాత్రలను పోషించడంలో నిపుణుడు—శరీరం చిన్నదైనా శారీరం బృహత్తరం—యమ- కంసపాత్రలలో అద్వితీయుడు.—సినిమా, నాటక రంగాలలో నిష్ణాతుడు.

Vemuri Gaggayya

Playing mythological Villain's roles with deftness-normal in Physique but expansive in Voice-Has no parallel in playing "Yama and Kamsa"-Equally efficient on the stage and screen.

పసుపులేటి కన్నాంబ

ప్రముఖ రంగస్థలనటి. గాయని. టాకీయుగంలో వివిధ నాయిక పాత్రలు నిర్వహించారు.

Pasupuleti Kannamba

A singer and famous stage artiste. She played many heroine roles in films.

సర్ ఆర్థర్ కాటన్

ఈయన తెలుగుదేశాన్ని భారతీయ ధాన్యా గారంగా మార్చిన మేధావి. గోదావరి ఆనకట్టను కట్టించారు. కృష్ణా ఆనకట్టను రూపొందించారు.

యల్లాప్రగడ సుబ్బారావు

జీవ రసాయనిక శాస్త్రములో ప్రపంచ ప్రఖ్యాతి నందిన మహాపురుషుడు. లెడర్లే ఔషధ సంస్థకు పర్యవేక్షకుడుగా నుండెను.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య

విశ్వవిఖ్యాత ఇంజనీరు. మైసూరు దివానుగా నీటిపారుదలలోను జలవిద్యుత్ విషయాలలోను సాటిలేని మేటి.

ఆచంట లక్ష్మీపతి

ఆయుర్వేదాన్ని పునరుద్ధరించిన మహానీయులలో ఒకరు. అకళంక దేశభక్తుడు-సంస్కర్త.

దివి గోపాలాచార్యులు

ఇరవయ్యో శతాబ్దపు తొలి రోజులలో ఆయుర్వేద వైద్యవిధానానికి పట్టుగొమ్మ. చరక, సుశ్రుత ఆదిగ్రంథాలకు తెలుగు వ్యాఖ్యానం రచించినారు. ఆయుర్వేద విద్యా ప్రోత్సాహానికి భూరివిరాళాలిచ్చారు. పాశ్చాత్య పద్ధతిలో ఆయుర్వేద నుండులపై పరిశోధనచేసి వాటిలోని పాళ్ళను సిద్ధాంతీకరించారు.

డా. సూరి భగవంతం

ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త. అనేక ఉన్నత పదవులను అవలంబించిన మేధావి.

Sir Arthur Cotton

The architect of the Telugu Country becoming the granary of India. He constructed the Godavari anicut and planned the Krishna anicut.

Yellapragada Subba Rao

Achieved world fame in Bio-Chemistry. Was the Director of Leaderlie, a Pharmaceutical firm.

Mokshagundam Visweswaraiah

World famous Engineer. Diwan of Mysore. Expert in Hydraulics and Hydro Power.

Achanta Lakshmipathi

One of the revivers of Ayurveda. Nationalist, Reformist.

Divi Gopalacharyulu

Promoter of the cause of Indian system of Medicine (Ayurveda) in early twentieth century. Wrote Telugu Commentary for Sanskrit works, Charaka and Susruta. Donated large sums of money for promotion of Ayurveda—Carried on research in standardising indigenous drugs and medicines.

Dr. Suri Bhagavantam

World famous Scientist. Served in various high posts.

డా. వై. నాయుడమ్మ

చర్మ పరిశోధనలో అంతర్జాతీయ ఖ్యాతి గడించారు. అనేక ఉన్నత పదవులను అలంకరించారు.

Dr. Y. Nayudamma

An international authority on Leather processing—Held eminent positions.

నూతక్కి భానుప్రసాదరావు

ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త, భారతదేశపు అణుయుగ కర్తలలో ఒకరు.

Nutakki Bhanu Prasada Rao

Famous Atomic Scientist—Put India on the world map of Atomics.

అయ్యగారి రామమూర్తి

దేశంలో మొదటి పరికరాల సంస్థని స్థాపించిన మహనీయుడు (ఆంధ్ర సైంటిఫిక్ కంపెని, మచిలీపట్టణము).

Ayyagari Ramamurthy

Pioneer industrialist in the manufacture of scientific equipment—(Andhra Scientific Co., Machlipatnam).

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

కొద్ది జీతంతో జీవితం ప్రారంభించి, అమృతాంజనంతో అపార ధనార్జనచేశారు. ఆంధ్రాభ్యుదయంకోసం, ఆంధ్రరాష్ట్ర సిద్ధికోసం, ఆంధ్ర పత్రిక స్థాపించారు. ఈవిలో 'విశ్వరూప', అమృతాంజనం, ఆంధ్ర పత్రికలతో నాగేశ్వర రావుగారికి అవినాభావ సంబంధం.

Kasinadhuni Nageswara Rao Pantulu

Started humbly and became rich with his patent 'Amrutanjan.' Founder of Andhra Patrika. Liberal with donations. Staunch supporter of separate Andhra State and Promoter of Andhra Maha Sabha. Amrutanjan, Andhra Patrika and he were inseparable.

సి. వై. చింతామణి

ప్రముఖ ఆంగ్ల పాత్రికేయుడు. విశాఖపట్నం, మద్రాసు, బొంబాయి, లక్నో, అలహాబాదు నగరాలలో ఆంగ్ల పత్రికలకు సంపాదకులు. 16 సంవత్సరాలు "సంయుక్త రాష్ట్రాల" శాసన సభ్యులు. 2 ఏళ్లు విద్యా, పారిశ్రామిక మంత్రి. లండన్‌లో మొదటి రౌండ్ టేబిల్ సమావేశానికి హాజరైనారు. ఉత్తర హిందూస్థానంలో ఆంధ్రుల సంపాదకీయనైపుణ్యాన్ని నెలకొల్పారు.

C. Y. Chintamani

An eminent English Journalist. Edited papers at Visakhapatnam, Madras, Bombay, Lucknow and Allahabad. Established a reputation for Andhras in English Journalism in North India. Member of State Legislature of United Provinces for 16 years and was Minister of Education and Industry for 2 years. Attended 1st Round Table Conference in London.

ముట్నూరి కృష్ణారావు

ఈయన రఘుపతి వేంకటరత్నం నాయుడుగారి శిష్యులు. బ్రహ్మ సమాజంలోను ఆధ్యాత్మిక విషయాలలోను ఆసక్తులు. మచిలీపట్నం నుంచి వెలువడే ప్రజాభిమానంగల వారపత్రిక "కృష్ణాపత్రిక"కు నలభై సంవత్సరాలు సంపాదకత్వం నిర్వహించారు.

కవుతా శ్రీరామ శాస్త్రి

శారద అనే మాసపత్రికను స్థాపించారు — గొప్ప వక్త.

కోటంరాజు పున్నయ్య

ఉన్నత విద్యాభ్యాసం లేకుండానే మద్రాసులో ఆంధ్ర దినపత్రికకూ, ఇంగ్లీషు వారపత్రికకూ, సంపాదకులుగా ఉన్నారు. కరాచీలోని 'నూకైమ్సు' సంపాదకులుగా ఆహ్వానింపబడి 'సింద్ అబ్జర్వర్' కు సంపాదకులుగా స్థిరపడి కీర్తి నార్జించారు. కరాచీలో ఒక ప్రాంతానికి "పున్నయ్యపూర్" అని పేరు.

ఖాసా సుబ్బారావు

ప్రపంచ ప్రఖ్యాత పత్రికా రచయిత - వ్యక్తియే ఒక మహా సంస్థగా జీవించిన మహనీయుడు.

యం చలపతిరావు

ప్రపంచ ప్రఖ్యాత ఆంగ్లపత్రికా రచయిత, నేషనల్ హెరాల్డు సంపాదకులు, సర్ సి. వై. చింతామణిగారి శిష్యులు.

చల్లా శేషగిరిరావు

ప్రఖ్యాత ఆంధ్రపత్రికా సంపాదకుడు.

Mutnuri Krishna Rao

A disciple of Sri R. Venkataratnam Naidu. Inclined favourably to Brahmo Samaj and Philosophical subjects. Editor of "Krishna Patrika" a much read weekly from Machilipatnam for forty years.

Kowta Sri Rama Sastry

Established the first literary monthly Sarada—good orator.

Kotamraju Punnayya

Without higher education he was an editor of "Andhra Patrika" daily, a weekly "Humanity" at Madras. Was editor' "New Times" Karachi and became the editor of a daily 'Sind Observer'. A locality in Karachi was named after him.

Khasa Subba Rao

World famous journalist- lived like an institution.

M. Chalapati Rao

Internationally famous journalist - Editor of National Herald. Disciple of Sir C. Y. Chintamani.

Challa Seshagiri Rao

A famous Editor of Andhra Patrika.

కె. ఎన్. కేసరి

కేసరి కుటీరమనే ఆయుర్వేద ఔషధశాలలో, గృహలక్ష్మిని పండించి, కవితా కంకణాన్ని రూపొందించి, విద్యాలయాలను స్థాపించిన వితరణశాలి.

K. N. Kesari

A liberal donor who started a high school. Edited the monthly "Gruhalakshmi" for women and a golden bracelet in poetry for women from out of dividends of Kesari Kuteeram and an institution for promotion of Ayurveda.

సురవరం ప్రతాపరెడ్డి

కవి, నాటక రచయిత, నవలాకారుడు, మహా పరిశోధకుడు. మన్వాది ధర్మశాస్త్రాల లోతులను తరచి చూచారు. 24 సంవత్సరాలు గోల్కొండ పత్రికకు సంపాదకులు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆయన పాల్గొనని ప్రజాహితోద్యమం తెలంగాణాలోలేదు. తెలంగాణా ప్రథమాంధ్ర మహాసభ అధ్యక్షుడు.

Suravaram Pratapa Reddy

A poet, dramatist, novelist and a research scholar. A lawyer by education. Delved into the "Smritis", codes of conduct. Editor 'Golconda' a biweekly for 24 years. First President of Andhra Maha Sabha, connected with every movement or institution of Telangana area directly or indirectly.

తాపీ ధర్మారావు

క్రొత్తపాళీ పేరుతో నిశిత విమర్శా వ్యాసాలను వెలయించారు - పత్రికారచయిత, వ్యాఖ్యాత, అభ్యుదయ భావాలుగల వ్యంగ్య రచయిత, సామాజిక చైతన్యంకోసం పోరాడిన ఒక విధమైన విప్లవకారుడు.

Tapi Dharma Rao

A sharp critic who wrote under the pen name "New Nib". A journalist and commentator. A satirist with progressive views. In a way a revolutionary with a social purpose.

న్యాపతి నారాయణమూర్తి

ప్రముఖ పత్రికా రచయిత.

Nyapati Narayana Murthy

Famous journalist.

నార్ల వెంకటేశ్వరరావు

తెలుగులో పత్రికారచనకు ప్రాభవాన్ని ప్రజాదరణనీ కూరిచిన విశిష్ట వ్యక్తి.

Narla Venkateswara Rao

Brought glory and popularity to journalism among people. Distinguished personality.

కపిల కాశీపతి

హాస్య చతురుడు - పత్రికా రచయిత. అనేక పదవులను అలంకరించారు.

టి. గోపీచంద్

పత్రికా సంపాదకుడు, నవలా రచయిత, నాటకకర్త.

జిడ్డు కృష్ణమూర్తి

మదనపల్లిలో పుట్టిన మాణిక్యం. శంకరాచార్యులకు, నాగార్జునాచార్యులకు మేధోవారసుడు. దివ్యజ్ఞాన సమాజ సంస్థాపకురాలు అనిబిసెంటుచే అవతార పురుషుడుగా గణుతి కెక్కినవాడు. మౌలిక, తాత్విక వేత్తలలో అగ్రగణ్యుడు. దార్శనికుడు—తెలుగువాడు.

సర్వేపల్లి రాధాకృష్ణన్

విశ్వ విఖ్యాత తత్వవేత్త—వాగ్మి—మాజీ రాష్ట్రపతి—విద్యావేత్త.

వి. వి. గిరి

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంగారికి తగిన శిష్యుడై చివరివరకూ ఆ బాటలోనే నడచిన ధీరుడు. గొప్ప బారిష్టరు, ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ కార్మిక మహోద్యమ నిర్మాతలలో ఒకరు-నిర్దుష్టమైన అభిప్రాయాలు గల వ్యక్తి-వాటియందు నమ్మకము ఆచరణకల వ్యక్తి - "భారతరత్న" బిరుదాంకితుడు-మాజీ రాష్ట్రపతి.

కూర్మా వెంకటరెడ్డి నాయుడు

విద్యావేత్త—పరిపాలనాదక్షుడు మద్రాసు గవర్నరు—అణ్ణామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు—ప్రముఖ న్యాయవాది.

Kapila Kasipati

Endowed with an indomitable sense of humour, shone as a writer, journalist and in several government seats.

T. Gopichand

An Editor, Novelist and Dramatist.

Jiddu Krishnamurthy

Kohinoor of Madanapalli. Intellectual successor of Adisankara and Nagarjunacharya. Regarded as an incarnation of God by Dr. Annie Beasant, founder of the Theosophical Society. Top most among fundamentalistic philosophers, visionary. A Telugu man.

Sarvepalli Radhakrishnan

An Educational and internationally reputed Professor of Philosophy- Orator - former President of India.

V. V. Giri

One of the worthiest lieutenants of Andhra Kesari T. Prakasam whose loyalty remained unstinted unto the last - a bar-at-law and a world labour leader-man with strong convictions and unshakable faith honoured as "Bharatha Ratna" - ex-President of India.

Kurma Venkata Reddi Naidu

An educationist and earned name as an able administrator - was Governor of Madras and Vice Chancellor of Annamalai University. A reputed advocate.

కొంతి వెంకటరామమూర్తి

పరిపాలనాదక్షుడు. గోదావరి నదిపై రూపొందని రామపాదసాగర నిపేదిక కర్త. గవర్నరు.

S. V. Rama Murthi

An able administrator, who prepared the project report of the infructuous Ramapada-sagar on Godavari. Governor.

బుర్గుల రామకృష్ణారావు

బహుభాషా పండితులు; అనువాద కర్త. గొప్ప న్యాయవాది. సంయమన శీలముగల గొప్ప నాయకుడు. హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి. కేరళ, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలకు గవర్నరుగా ఉన్నారు.

Burugula Ramakrishna Rao

Gifted with scholasticity in many languages-an able translator-eminent lawyer-leader with a quality of a great restraint-acted as Chief Minister of erstwhile Hyderabad State after police action. Sometime Governor of Kerala and Uttar Pradesh.

మెహిదీ నవాజ్ జంగ్

నైజాం ప్రభుత్వంలో అనేక బాధ్యతాయుత పదవులను అలంకరించారు. కవులను కళాకారులను ఎంతోమందిని పోషించిన దాత. నీలోఫర్, కాన్సర్ ఆసుపత్రులను స్థాపించటంలో ప్రముఖపాత్ర వహించినవ్యక్తి. గుజరాతు మాజీ గవర్నరు.

Nawab Mehdi Nawaz Jung Bahadur

Held high positions during Nizam's rule. Patronised many poets and artists. One of the founder members of Niloufer and Cancer Hospitals at Hyderabad. Ex-Governor of Gujarat.

ఎస్. ఎల్. శీలమ్

ప్రవాసాంధ్ర ప్రముఖ వ్యక్తులలో ఒకరు. పాండుచేరి లెఫ్టినెంటు గవర్నరు. బొంబాయి రాష్ట్రప్రభుత్వంలో ఎన్నో బాధ్యతాయుత పదవులను నిర్వహించారు.

S. L. Seelam

One of the prominent Telugu leaders outside our province. Lt. Governor of Pondicherry. Took up many responsibilities in the Bombay Government.

జనరల్ శ్రీనగేష్

సైన్యంలో ఉన్నత పదవులను అధిష్టించి పోలీసుచర్య అనంతరమందు హైదరాబాదురాష్ట్రానికి గవర్నరు అయ్యారు.

General Sri Nagesh

Having occupied high status in military, he became the Governor of Hyderabad State after police action.

అనంతశయనం అయ్యంగార్
*

సంస్కృత భాషాకోవిదులు, లోకసభ మాజీ స్పీకరు, మాజీ బీహారు గవర్నరు, పరిణతి చెందిన రాజకీయవేత్త.

M. Ananta Sayanam Ayyangar

A scholar in Sanskrit, former Speaker of Lok Sabha and former Governor of Bihar. Well-versed in Political Science.

బెజవాడ గోపాలరెడ్డి

ప్రజలకు, కవి పండితులకు ప్రియతమమైన నాయకుడు. విశ్వభారతి పట్టభద్రుడు. కవిహృదయం కలవాడు — ఉత్తరప్రదేశ మాజీ గవర్నరు.

B. Gopala Reddy

Equally loved by people, poets and scholars. A lovable leader. A graduate of Viswa Bharati. A man with a poetic heart.

బుర్రా వెంకటప్పయ్య

పరిపాలనాదక్షుడు. ఆర్థికవేత్త. రిజర్వుబ్యాంకు గవర్నరు. గ్రామ విద్యుదీకరణ సంస్థ అధ్యక్షులు.

B. Venkatappaiah

Reputed administrator. Financial Wizard. Governor, Reserve Bank of India. Chairman, Rural Electrification Development Board.

ఆలీయావర్ జంగ్

జాతీయవాది. అన్ని విమోచనోద్యమాలకు చేయూత నిచ్చాడు. విద్యావేత్త, రాయబారి, గవర్నర్.

Ali Yawar Jung

A nationalist. Encouraged every move for liberation; an educationist, an ambassador and a Governor.

మీర్ అక్బర్ అలీఖాన్

నైజాం కాలంలోనూ, జాతీయ ప్రభుత్వ కాలంలో ప్రజలకోరకై ఎన్నో పోరాటాలను చేసినవ్యక్తి — జాతీయ వాది. ఒరిస్సా గవర్నరు.

Mir Akbar Ali Khan

During the regime of Nizam and also under the democratic Government he has participated in many a people's struggle. Now Governor of Orissa.

మర్రి చెన్నారెడ్డి

ఉత్తరప్రదేశ్ గవర్నరు. అనేక ఉద్యమాలకు అధినేత.

M. Chenna Reddy

Governor of Uttar Pradesh. Progenitor of many agitations and campaigns for people's cause.

బయ్యా నరసింహ శర్మ

ప్రముఖ న్యాయవాది. మితవాద నాయకుడు. 5 ఏళ్లు కేంద్ర ప్రభుత్వంలో ఎక్జిక్యూటివ్ కౌన్సిలరుగా పని చేశాడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరిన ప్రథమాంధ్ర మహా సభకు అధ్యక్షత వహించారు.

వరాహగిరి వెంకటజోగయ్య

జాతీయ భావాలుగల న్యాయవాది. కేంద్ర శాసనసభ సభ్యుడు. కాంగ్రెసువాది-బరంపురం, మద్రాసు రాష్ట్రంలోనే ఉండాలని వాదించటానికి ముమ్మారు లండను వెళ్ళారు.

మోచర్ల రామచంద్రరావు

పౌరవిషయాలలో ఆసక్తి కలిగిన ప్రముఖ న్యాయవాది. 12 ఏళ్లు మదరాసు శాసన సభా సభ్యులు కేంద్రశాసనసభకు ఎన్నికైనారు. మొదటి రౌండు టేబిలు సమావేశానికి హాజరై నారు.మదరాసు భూమితనఖాబ్యాంకు అధ్యక్షులుగా రైతు సమస్యలను పరిష్కరించారు. రాజకీయంగా లిబరల్ పార్టీ సభ్యుడై నా నిజానికి ఆయన ప్రజల మనిషి.

అల్లాడి కృష్ణస్వామి

ఈయన న్యాయ శాస్త్రవేత్త. మద్రాసు ప్రభుత్వానికి 16 సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా అడ్వకేట్ జనరల్ గా ఉన్నారు. కాన్స్టిట్యూయంట్ అసెంబ్లీ సభ్యులు. మొదటి కాన్స్టిట్యూషన్ చిత్తుప్రతిని తయారుచేశారు.

భూపతిరాజు వెంకటపతిరాజు

సమర్థుడైన న్యాయవాది—మదరాసు ఢిల్లీలలో శాసన సభ్యులు—చాలాకాలం విశాఖపట్టణ పురపాలక సంఘాధ్యక్షుడు.

Bayya Narasimha Sarma

An eminent lawyer and a liberal politician. Was an executive Councillor for five years in Central Government. Presided over the first Andhra Maha Sabha that demanded a separate Andhra State.

Varahagiri Venkata Jogayya

A nationalist lawyer—Congressman-member of the Central Legislature - went thrice to London for the inclusion of Berhampore in Madras State.

Mocharla Ramachandra Rao

An eminent lawyer interested in Civic affairs. Member of Madras State Legislature for 12 years-was elected to Central Legislature. Attended 1st Round Table Conference. Was the President of Madras Land Mortgage Bank and relieved the troubles of Agriculturists. Politically a liberal but practically a people's man.

Alladi Krishna Swamy

A legal luminary. Advocate-General of Madras Government for the longest period of sixteen years. One of the experts in Constitutional law. Member of the Constituent Assembly and prepared the first draft of the Constitution of India.

Bhupati Raju Venkatapati Raju

An able advocate - Member of the Legislatures at Madras and Delhi—For a long time was the Chairman, Visakhapatnam Municipality.

దువ్వూరి నరసరాజు

సుప్రీంకోర్టు న్యాయవాది — ప్రముఖ న్యాయ శాస్త్రవేత్త — ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వకేట్ జనరల్ —.

కోపల్లె హనుమంతరావు

1907 లో బందరులో జాతీయ విద్యాసంస్థను ప్రారంభించినారు.

న్యాపతి సుబ్బారావు

1914 లో అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి. సంఘ సంస్కర్త.

పిట్టి త్యాగరాయశెట్టి

ఈయన జస్టిస్ పార్టీని స్థాపించారు. 40 ఏళ్లు పుర పాలక సంఘసభ్యులుగా ఉన్నారు. చేనేత మగ్గాలను పరిశ్రమగా గణన కెక్కించారు. అత్యధిక బలంతో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా సంక్షేమమే ఆయన ఆశయం.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

ఎడింబరో (స్కాట్‌లాండ్) విశ్వవిద్యాలయపు అధిస్నాతకుడు. కవి, పండితుడు, గాయకుడు, విమర్శకుడు, రాజకీయవేత్త, మహా వక్త. హిందూ ధర్మము ప్రపంచ మతాలసారమని చాటిన మేధావి.

కొండా వెంకటప్పయ్య

ఆంధ్రోద్యమ నాయకులు - 1913 ప్రథమాంధ్ర మహాసభ కార్యదర్శి - 1923 లో అఖిలభారత కాంగ్రెసుకు అధ్యక్షులు. గొప్ప వక్త - కవి - దేశభక్త బిరుదాంకితుడు.

Duvvuri Narasa Raju

A famous authority on Law- Advocate of the Supreme Court of India, and a former Advocate General of Andhra Pradesh.

Kopalle Hanumantha Rao

Founded National College in Masulipatam in 1907.

Nyapati Subba Rao

He was the General Secretary of All India Congress Committee (1914). A social reformer.

Pitti Tyagaraya Shetty

Promotor of the justice party was a member of the municipality for a period of forty years. He gave the status of an Industry to handlooms. He was elected to the State Legislature with highest majority. Welfare of the people was his objective.

Duggirala Gopalakrishnaiah

A post graduate from Edinburgh (Scotland). Scholar, Poet, Singer, Critic, Politician and an Orator. An intellectual who declared that Hindu way of life is the essence of all world religions.

Konda Venkatappaiah

Leader of the Andhra Movement. He was the General Secretary of the First Andhra Conference (1913). President of the All India Congress Committee (1923). Great Orator and Poet. Holds the title of "Desabhakta"



బులుసు సాంబమూర్తి

గాంధీగారిచేత 'మహర్షి' బిరుదాన్నిపొందిన మహనీయుడు.

1923 లో కాకినాడలో జరిగిన అఖిలభారత జాతీయ మహాసభయొక్క ఆహ్వానసంఘ కార్యదర్శి. త్యాగశీలి.

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య

మేధావి, రాజకీయ చతురుడు, పత్రికా సంపాదకుడు, భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు, మధ్యప్రదేశ్ మాజీ గవర్నరు. అఖిలభారత కాంగ్రెసుచరిత్ర రచించారు. మచిలీపట్టణంలో ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రా ఇన్సూరెన్సు సంస్థలను నెలకొల్పారు.

ప్రతివాది భయంకరాచారి

కాకినాడ బాంబుకేసులో అండమానుదీవుల్లో యావజ్జీవ కారాగార శిక్ష ననుభవిస్తూ, జైలు అక్రమాల నెదిరిస్తూ 48 రోజుల నిరాహారదీక్ష బూనిన విప్లవవాది.

అయ్యదేవర కాళేశ్వరరావు

విశాలాంధ్ర మహాసభ స్థాపకుడు, ఉద్యమకర్త - తెలుగు, ఉర్దూ అకాడమీ స్థాపకుడు - పారిభాషిక పదకోశ నిర్మాతలలో ఒకరు — అకళంక దేశభక్తుడు, హరిజనోద్ధరణోద్యమ ప్రారంభకుడు.

బెజవాడ రామచంద్రారెడ్డి

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ మాజీ చైర్మను.

ప్రొ. యన్. జి. రంగా

విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించి, ఉన్నత ప్రమాణాలతో దేశసేవచేసిన నాయకుడు, రైతుబాంధవుడు.

Bulusu Sambamurty

Gandhiji gave him the title 'Maharshi'. Secretary of the Reception Committee of the All India Congress Committee (Kakinada-1923). Symbol of sacrifice.

Dr. B. Pattabhi Sita Ramayya

An Intellectual, able politician, editor and President of the Indian National Congress. Former Governor of Madhya Pradesh and author of History of Indian National Congress. Promoted the Andhra Bank and the Andhra Insurance Company at Masulipatnam.

Prativadi Bhayankarachari

A revolutionary who fasted for 48 days in jail, against the atrocities of the jailors while serving his life sentence in the Andamans.

Ayyadevara Kaleswara Rao

Promotor of the Visalandhra Mahasabha and movement. Established Telugu, Urdu Akademi - one of the promoters of the lexicon of technical terms. Unqualified patriot. Started the Harijan uplift movement in Andhra Pradesh.

B. Ramachandra Reddy

Ex-Chairman of Madras Legislative Council.

Prof. N. G. Ranga

Educated in England—Served the country with high values—A benefactor of farmers.

మాడపాటి హనుమంతరావు

తెలంగాణా ఆంధ్రోద్యమ నిర్మాతలలో ప్రథమ గణ్యుడు-రచయిత-వ్యాసకర్త-గ్రాంథిక శైలి ఉపన్యాసకుడు-ఆంధ్రపితామహ బిరుదాంకితుడు - అత్యంత వినయ సంపన్నుడు-ఉదాహరణ ప్రాయమైన ఆచరణ కల వ్యక్తి.

Madapati Hanumantha Rao

One of the founders of the Andhra movement in Telangana - writer - essayist— and a speaker in chaste Telugu—Titled as "Andhra Pita Maha"—too humble to his greatness—A man of action worthy of emulation by others.

కె. వి. రంగారెడ్డి

ప్రముఖ న్యాయవాది. తెలంగాణా ఆంధ్ర మహా సభను నిర్వహించిన ప్రథమ నాయకులలో ఒకరు. తెలుగు ప్రజల హక్కుల కొరకు నిర్విరామంగా కృషిచేసిన వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి.

K. V. Ranga Reddy

Famous lawyer. One of the founders of Andhra Maha Sabha in Telangana. A fighter to safeguard the rights of Telugu people. Ex-Deputy Chief Minister of Andhra Pradesh.

దేవులపల్లి వెంకటేశ్వరరావు

వందేమాతరం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విద్యార్థి నాయకుడు. ప్రథమంగా విధంతు వివాహం చేసుకొన్న సంస్కర్త. నిజాం రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీకి కార్యదర్శియై చారిత్రాత్మక పోరాటం నడిపించాడు.

Devulapalli Venkateswara Rao

Student leader who intensified Vandemataram movement. First reformer to marry a widow. Carried on historic struggle as General Secretary of Communist Party of Nizam's State.

బద్దం ఎల్లారెడ్డి

సహజ దేశభక్తుడు. ఆయన పాల్గొనని, కారాగార శిక్ష ననుభవించని జాతీయ ప్రజా ఉద్యమాలులేవు. కమ్యూనిస్టు నాయకుడుగా ఆంధ్రమహాసభ అధ్యక్షుడుగా ప్రజా పోరాటాలకు సారథ్యం వహించాడు.

Baddam Yella Reddy

Born Nationalist, there is not a national and people's movement in which he did not participate and suffer imprisonment. President of the Andhra Maha Sabha and Communist leader who spear-headed the people's movement.

రావి నారాయణ రెడ్డి

ఆంధ్ర మహాసభ ఆరంభ సభ్యులలో ఒకరు - భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు - అకళంక దేశ భక్తుడు.

Ravi Narayana Reddy

One of the founder members of Andhra Mahasabha- (Nizam's Dominions) Leader of C.P.I. - Staunch Nationalist.

తెన్నేటి విశ్వనాథం

గాంధేయ వాదియైన స్వాతంత్ర్య యోధులు. ఆంధ్ర రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి. దశాబ్దాలుగా ప్రజా పార్టీ అధ్యక్షుడు.

Tenneti Viswanadham

Freedom fighter with Gandhian ideals. Ex-Finance Minister of Andhra State. For decades has been the President of Praja Party.

పొట్టి శ్రీరాములు

ఆంధ్ర రాష్ట్ర సిద్ధికై అచంచల దీక్షతో అనన్య సాధ్య మైన నిరసన వ్రతం సాగించి ఆత్మార్పణం కావించిన త్యాగ ధనులు.

Potti Sri Ramulu

His name spells sacrifice. He fasted unto death for the realisation of his life-dream, the Andhra State.

వావిలాల గోపాల కృష్ణయ్య

ప్రముఖ స్వాతంత్ర్య యోధులు. తన జీవితాన్ని ప్రజాక్షేమానికి అంకితంచేశారు. పరిపాలన తెలుగులోనే సాగాలని, కృషిచేసి సాధించారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికార భాషా కమిషను అధ్యక్షులు.

Vavilala Gopala Krishnaiah

Famous freedom fighter. Dedicated his life for the welfare of the people. He fought and succeeded that administration of the state should be carried on in Telugu. Currently is the Chairman of the Official Language Commission.

కడప రామసుబ్బమ్మ

స్వాతంత్ర్య సమరంలో అపూర్వత్యాగాలను చేసిన సాధ్వీమణి. కడప జిల్లా బోర్డు అధ్యక్షురాలు.

Cuddapah Rama Subbamma

A selfless worker who did immense sacrifice during freedom struggle. Ex-President of District Board of Cuddapah.

చంద్ర రాజేశ్వరరావు

భారతకమ్యూనిస్టు పార్టీ కార్మికోద్యమ కార్యదర్శి.

Chandra Rajeswara Rao

Secretary-Communist Party of India. An able Organiser.

పుచ్చలపల్లి సుందరయ్య

మొదట కాంగ్రెసు వాది, పిదప కమ్యూనిస్టు పార్టీ నిర్మాత, జాతీయస్థాయిగల అతివాద కమ్యూనిస్టు నాయకుడు.

P. Sundarayya

Initially a Congressman, who later built up the Communist Party, a Communist Marxist Leader of National Stature.

జమలాపురం కేశవరావు

తెలంగాణా జాతీయోద్యమ నాయకుడు. వక్త.

Jamalapuram Kesava Rao

A leader of Telangana nationalist movement. An orator.

స్వామి రామానందతీర్థ

నైజాం రాష్ట్ర జాతీయోద్యమ ప్రారంభకులలో ఒకరు. సర్వోదయవాది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ఆశీస్సులందించి తెలుగు లందరిని సమీకరించిన నాయకుడు.

Swami Ramananda Tirtha

One of the foremost Promoters of Nationalist Movement in Nizam's Dominions. A Sarvodaya leader who blessed the formation of Andhra Pradesh integrating all the Telugus.

మఖ్దూం మొహియ్యుద్దీన్

తాను ముస్లిమైనా మహమ్మదీయ ప్రభువగు నిజాము నెదిరించి ప్రజాపోరాటాన్ని జాతీయతను నెలకొల్పిన నాయకుడు. కవి. ప్రజాహిత జీవి.

Makhdoom Mohiuddin

A Nationalist Muslim Leader who led the uprising against the Nizam, a Muslim ruler; A Poet, who lived for the common man.

ఉమ్మెత్తల కేశవరావు

తెలంగాణా జాతీయోద్యమ నాయకులు. గాంధేయవాది.

Vumethala Kesava Rao

Leader of Telangana Nationalist Movement. An ardent follower of Mahatma Gandhi.

కొత్త రఘురామయ్య

బార్-ఎట్-లా. ప్రభుత్వ యంత్రాంగంలో అధికారియై, తన దక్షతను నిరూపించి, రాజకీయాలలోనికి రంగ ప్రవేశం చేసిన నాయకుడు.

K. Raghuramaiah

Bar-at-Law. Having taken up various official assignments in the Government in the beginning he proved his efficiency well. Later he made a glorious entry into Political arena.

పాకాల వెంకటరమణరావు

మైసూరు రాష్ట్రంలో ప్రధాన న్యాయమూర్తిగా, దివానుగా వ్యవహరించారు.

Pakala Venkata Ramana Rao

Was a Chief Justice of High Court and Diwan in Mysore State.

పాకాల వెంకట రాజమన్నారు

మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి-నాటక రచయిత-జాతీయ సంగీత నాటక అకాడమీ ప్రథమాధ్యక్షుడు.

Pakala Venkata Rajamannar

Former Chief Justice of Madras High Court-Dramatist and first President of Sangeeta Nataka Akademi (Akademi of Music and Drama) India.

బిచ్చు జగన్నాథ దాసు

ఒరిస్సా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి-సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో మొదటి తెలుగువాడు.

Bachu Jagannadha Das

Former Chief Justice of High Court of Orissa-first Telugu Judge of Supreme Court of India.

జస్టిస్ కోకా సుబ్బారావు

ఆంధ్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి-సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి- న్యాయశాస్త్ర మేత్త.

Justice Koka Subba Rao

Former Chief Justice of High Court of Andhra and Supreme Court of India. A Legal luminary.

జస్టిస్ పి. చంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి.

Justice P. Chandra Reddy

Ex-Chief Justice of the High Court of Andhra Pradesh.

పింగళి జగన్మోహనరెడ్డి

సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తి, పరిపాలనాదక్షులు, విద్యావేత్త.

P. Jagan Mohan Reddy

Judge of Supreme Court of India. Administrator and an educationalist.

జస్టిస్ కుమరయ్య

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి.

Justice Kumaraiah

Ex-Chief Justice of the High Court of Andhra Pradesh.

కె. వి. ఎల్. నరసింహము

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి.

K. V. L. Narasimham

Ex-Chief Justice of the High Court of Andhra Pradesh,

గోపాలరావు ఎక్బోటే

మాజీ హైదరాబాదు ప్రభుత్వంలో విద్యామంత్రి– ఆంధ్రప్రదేశ న్యాయస్థానపు మాజీ ప్రధాన న్యాయమూర్తి.

Gopal Rao Ekbote

A minister for Education of the former Government of Hyderabad. Ex-Chief Justice of High Court of Andhra Pradesh.

యస్. ఓబులరెడ్డి

ప్రముఖ న్యాయవాది–ఆంధ్రప్రదేశ్ గవర్నరు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి.

S. Obula Reddy

Able Lawyer and Governor of Andhra Pradesh. Chief-Justice of the High Court of A.P.

ఆవుల సాంబశివరావు

వ్యక్తి న్యాయాన్ని, న్యాయవ్యక్తీకరణనీ తన వ్యక్తిత్వంతో మలచుకొన్న న్యాయమూర్తి–మానవతావాది– కళాప్రియుడు.

Avula Sambasiva Rao

A rare blending of Personality—A protector of fundamental rights and just exposition of Justice— A great humanist Connoisseur of art.

పానుగంటి రామరాయణంగారు

దక్కనులోని పానగల్లు నుంచి వచ్చి కాళహస్తిలో స్థిరపడిన కుటుంబీకులు – యౌవనంనుంచి రాజకీయాలలో ఆసక్తి కలిగిన అధిస్నాతకుడు – మదరాసు రాష్ట్రంలో జస్టిస్ పార్టీ ముఖ్యమంత్రియైన తెలుగువారు-ముఖ్యమంత్రిగా, హిందూదేవాదాయ, ధర్మాదాయ చట్టాన్ని ప్రవేశపెట్టి దేశీయ వైద్య విద్యాలయాన్ని స్థాపించి, భారతీయులను పెద్ద ఉద్యోగాలలో నియమించడానికి కృషిచేశారు.

Panuganti Ramarayanam Garu

Belongs to a family of emigrants to Kalahasti from Panagal (Deccan). A post-graduate interested in politics from youth. A Justice party Chief Minister of Madras State who was responsible for the "Hindu Religious Endowments Act" and school of Indian medicine and fought for appointment of Indians in higher posts.

స్వేతా చలపతిరంగారావు

(బొబ్బిలి రాజా)

జస్టిస్ పార్టీ నిర్మాతలలో ఒకరు. బ్రిటిష్ కాలంలో మద్రాసు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి.

Svetha Chalapathi Ranga Rao

(Bobbili Raja)

Founder member of the Justice party-Chief Minister of Composite Madras State during British regime.

ఈడ్పుగంటి రాఘవేంద్రరావు.

నాగపూరులో నామహా కోసల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు. మధ్య రాష్ట్రాలకు రెండు ఏళ్ళు ముఖ్యమంత్రి గాను, ఏడు ఏళ్ళు హోమ్ మంత్రిగాను, కొద్ది కాలం గవర్నర్‌గాను ఉన్నారు. ఇండియా మంత్రికి సలహాదారుగా పనిచేశారు వైస్‌రాయ్ కోరికపై రక్షణ మంత్రిగా వ్యవహరించారు.

టంగుటూరి ప్రకాశం

ఆంధ్రకేసరి-స్వరాజ్య పత్రికా సంపాదకుడు–తన సర్వస్వాన్ని దేశానికర్పించిన ధీరుడు–సాహసి–మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాల ముఖ్యమంత్రి–దయార్ద్రహృదయుడైన మొరటు మనిషి–ప్రజలే ప్రకాశం–ప్రకాశమే ప్రజలు.

పి. ఎస్. కుమారస్వామి రాజా

1949–52 సంయుక్త మద్రాసు రాష్ట్రి ముఖ్య మంత్రి. రాజపాళయమునకు చెందిన తెలుగు క్షత్రియ వంశజులు.

నీలం సంజీవరెడ్డి

ఆంధ్ర కేసరి శిక్షణలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రియై, మిక్కిలి పట్టుదలతో వ్యవహారదక్షుడై పేరు గాంచిన వ్యక్తి. మరెన్నో పదవులను చేపట్టి అఖిల భారత ఖ్యాతి గాంచిన నాయకుడు.

దామోదరం సంజీవయ్య

దళిత జాతిలో జన్మించి, కుటీరాలలో పెరిగి, హిమాలయ ఉత్తుంగ శిఖరాలను చేరుకొన్న మహా మనీషి–భారత నాయకుడు – తేనె లొలుకు ధీరగంభీర కంఠస్వరముతో, కవితా హృదయంతో కమనీయంగా ఉపన్యసించి, ఎన్నో పదవుల లంకరించి, చిరస్మరణీయుడైన మహావ్యక్తి.

E. Raghavendra Rao

President of Mahakosal Congress Committee at Nagpur. Was Chief Minister of Central Provinces for two years, Home Minister for seven years and for a short period Governor of that State. Adviser to the Secretary of State for India, Defence Member, Indian Government.

T. Prakasam

Lion of Andhra - Editor of Swarajya - Sacrificed his all for the Country - Bold to the Core-Chief Minister of Madras and Andhra States - An uncouth yet kind Person-People are Prakasam and Prakasam is People.

P. S. Kumaraswamy Raja

Chief Minister of Composite Madras State 1949-52, from a Telugu Kshatriya family of Rajapalayam.

Neelam Sanjeeva Reddy

Groomed under Andhrakesari to be the first Chief Minister of Andhra Pradesh. Famous for resolving many a political crisis with an iron hand, successfully took up various responsibilities.

D. Sanjeeviah

That birth is a pure accident - is amply proved in this case. Having taken his birth in the depressed class he had attained Himalayan heights. A born leader with a nectar like voice, his manner of rendering the speech was highly musical, where as his presentation of subject is highly poetical. He had embellished many a post and his personality is memorable.

కాసు బ్రహ్మానందరెడ్డి

దేశీయ వ్యవహారాల మంత్రి. మితభాషి–పరిపాలనా దక్షుడు–ధైర్యశాలి.

Kasu Brahmananda Reddy

Home Minister-Government of India. Economist of words - Able administrator-Notorious in temperament.

పి. వి. నరసింహారావు

మాజీ ముఖ్యమంత్రి – రాజకీయ వేత్త. బహుభాషా పండితుడు. మేధావి. అఖిల భారత జాతీయ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి.

P. V. Narasimha Rao

Ex-Chief Minister - Political Pundit - Linguist and intellectual. At present General Secretary, All India Congress Committee.

జలగం వెంగళరావు

ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి. స్వయం కృషితో, నిర్భయమైన వ్యక్తిత్వంతో, మితభాషియై మాటలకన్న చేతలలో మిన్నయని పేరొందినవాడు.

Jalagam Vengala Rao

Present Chief Minister of Andhra Pradesh. came up the hardway with self-effort. Fearless by nature. Believes in talking less and doing more.

కోడి రామమూర్తి నాయుడు

తునిరాజావారి ఆదరంతో సర్కస్ కంపెనీని నడిపిన ప్రథమ ఆంధ్రుడు. ఉక్కు గొలుసును ఊపిరితిత్తులలో గాలినింపి ఛాతీపుట, రొమ్ముపై ఏనుగును మోయుట, వడిగా నడచుచున్న రెండు మోటారు కారులను చేతులతో ఆపుట, మొదలగువాటికి ఈయన ప్రసిద్ధుడు. మదరాసులో యూజీన్ సాండర్ దొరను తనతో కుస్తీపట్టమన్నాడు. 1912 లో ఇంగ్లండులో సర్కస్ ప్రదర్శనలిచ్చారు.

Kodi Ramamurthi Naidu

Was the first Andhra to start a circus Company under the Patronage of Raja of Tuni. Breaking an iron chain with chest expansion, loading an elephant on the chest, stopping a pair of fully accelerated motor cars with his hands were some of his famous feats. Challenged Eugene Sandor of Madras in wrestling. Gave performances in England in 1912. His name was a synonym to strength.

కల్నల్. సి. కె. నాయుడు

ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు.

Col. C. K. Naidu

Reputed Cricketer. Renowned for his sixers.

జె. పిచ్చయ్య

"అర్జున్" గ్రహీత–ప్రముఖ "బాల్ బాట్‌మింటన్" క్రీడాకారుడు.

J. Pitchayya

A famous Ball Badminton player who won the "Arjun" award.

పీటర్ తంగరాజ్

ఫుట్‌బాల్ ఆటగాడు. "అర్జున్" బహుమతి గ్రహీత.

Peter Thangaraj

A football player who won the "Arjun" award.

మీర్ ఖాసిం అలీ

టేబిల్ టెన్నిస్ ఆటగాడు. "అర్జున్" బహుమతి గ్రహీత.

Mir Khasim Ali

A Table Tennis player who won the "Arjun" award.

శ్రీమతి మూలినిరెడ్డి

వాలీబాల్ క్రీడాకారిణి - ఆంధ్రప్రదేశ్‌లో అర్జున బహుమతి పొందిన ప్రథమ వనిత.

Smt. Mulini Reddy

Volley ball Champion. First woman winner of 'Arjun' award in Andhra Pradesh.

కామినేని ఈశ్వరరావు

బరువు నెత్తుటలో ఆసియాలోనూ భారతదేశం లోనూ ప్రథముడుగా నిలచి 'అర్జున్' బహుమతిని పుచ్చుకున్నారు.

K. Eswara Rao

An 'Arjun' award winner in weight-lifting stood first in India and Asia.

సయ్యద్ నయీముద్దీన్

ఫుట్‌బాల్ ఆటగాడు. 'అర్జున్' బహుమతి గ్రహీత.

Syed Nayeemuddin

A football player who won the "Arjun" award.

టి. బలరాం

ఫుట్‌బాల్ ఆటగాడు. 'అర్జున్' బహుమతి గ్రహీత.

T. Balaram

A football player who won the "Arjun" award.


యూసుఫ్ ఖాన్

ఫుట్‌బాల్ ఆటగాడు. 'అర్జున్' బహుమతి గ్రహీత.

Yousuf Khan

A football player who won the "Arjun" award.





ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వ పాఠ్యగ్రంథముల ముద్రణాలయమున
ముద్రితము, హైదరాబాదు